
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 4ఫిబ్రవరి 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు: ఉగాది రోజున జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి గృహాల ప్రారంభ కార్యక్రమంలో సిఎం పాల్గొంటారని అందరూ సమన్వయంతో ముమ్మరంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని నూతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్, సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్ తో కలిసి " నవరత్నాలు –పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంపై" నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, గృహ నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వారు మండలాల వారీగా ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతివారం గృహ నిర్మాణాల బిల్లులు విడుదలవుతున్నాయని చెప్పారు. ఇకపై గహ నిర్మాణాలు వేగవంతం కావాలని సూచించారు.



మాట్లాడుతున్న కలెక్టర్

"కావలి"లో ఉత్కంఠ రాజకీయం..!

- సిఎంతో 'వంటేరు' భేటీ ఎందుకు
- "కాటంరెడ్డి" పాదయాత్ర మర్మమేమిటి
- "రామిరెడ్డి"కి రామ్...రామ్ మేనా ?
- వైసిపిలో మరో వికెట్ దిశగా వ్యూహం

వైసిపి 2024 ఎన్నికలకు అప్పుడే కసరత్తు మొదలు పెట్టింది.. ఇప్పటికే ముఖ్యమంత్రి వద్ద నున్న నివేదిక ఆధారంగా కొత్త వ్యూహాలు పన్ను తోంది. 175కి 175 అంటూ చెబుతోన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొందరికి టికెట్లు ఇవ్వలేనని ఇప్పటికే చెప్పినట్లు తెలుస్తోంది. వెంకటగిరి, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ఇద్దరు ఎంఎల్ఎలను పక్కన పెట్టి, నూతన ఇన్‌ఛార్జ్‌లను నియమించారు. ఇప్పుడు మూడో నియోజకవర్గంగా కావలి కనిపిస్తోంది. ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పనితీరుపై ఇప్పటికే ఇంటిలిజెన్స్ నివేదిక ముఖ్యమంత్రి వద్ద ఉంది. వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇవ్వరనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇక్కడ ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్‌రెడ్డి గురువారం సిఎం జగన్ మోహన్‌రెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మరో మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఇదే నా చివరి ఎన్నిక లంటూ పాదయాత్ర చేస్తున్నారు. ఇద్దరు నేతలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపు ధీమాగా చూస్తున్నారు.


సిఎంతో భేటీ అయిన వంటేరు వేణుగోపాల్‌రెడ్డి (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపిలో ఇప్పుడు రాజకీయ హడావుడి తీవ్రంగా సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లోని వ్యతిరేకత ఓవైపు, రానున్న ఎన్నికల్లో మొత్తం స్థానాలు వైసిపికే గెలుస్తుందనే నినాదం ఓ వైపు.. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల అభిప్రాయం ఎలా ఉన్నా 2024 ఎన్నికల్లో తమ రాజకీయ భవిష్యత్తును భద్రపరు చుకోడానికి వ్యూహాలు, పన్ను తున్నారు. ఇప్పటికే వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాణరెడ్డి వైసిపిని వీడారు. ఇటీవల నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైసిపిలో ఉండలేనని టిడిపిలోకి వెళతానని దాదాపు తేల్చేసింది. ఇప్పుడు కావలి నియోజకవర్గ అంశం వేదికపైకి వచ్చింది. ఇప్పటికే ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పనితీరుపై ముఖ్యమంత్రి వద్ద నివేదిక ఉంది. ఇటీవల జరిగిన పలు సమీక్షా సమావేశాల్లోనూ పనితీరుపై వారికి టికెట్ ఇవ్వడం కుదరదని సిఎం తేల్చి చెప్పారు. జిల్లాలో జరుగుతోన్న అనేక అవినీతి, అక్రమాలు, గ్రావెల్ మాఫియా, ఇంటి స్థలాల భూ సేకరణ, దౌర్జన్యాలు ఇలా అనేక విషయాల్లో స్థానిక నేతలు, ప్రమేయంతో ఎంఎల్ఎపై చెడ్డపేరు వచ్చింది. చేపల చెరువుల వేలం విషయంలోనూ కావలి నియోజకవర్గ నేతలే అంతా చేశారని అక్కడ ప్రజలే అంటున్నారు. ఎంఎల్ఎ అక్కడ నేతలపై తీవ్ర స్థాయిలో విమర్శ లొచ్చాయి. ఇదే సమయంలో అవినీతి జరిగిందని విషయాన్ని ఎంఎల్ఎ ఒప్పుకు న్నారు. మా నేతలు బలంగా ఉంటూ చెప్పడం వివాదాలకు దారి తీసింది. వైసిపి అధిష్ఠానం వద్ద కావలి ఎంఎల్ఎ పనితీరు సరిగా లేదనే నివేదిక ఉంది. ఈ నేపథ్యంలో కొత్త అభ్యర్థి వస్తారని ప్రచారం సాగు తోంది. కావలి నియోజకవర్గ టికెట్ కోసం మాజీ ఎంఎల్ఎలు వరుస కడు తున్నారు. తనకున్న పరిచ యాల,ను ఉపయోగించుకొని ఎవరి వ్యూహంలో వారు ఉన్నట్లు తెలు స్తోంది. ఇప్పటికే జిల్లాలోని వైసిపిలో గందరగోళం ఉండడంతో వైసిపి అధిష్ఠానం ఆచీ తూచీ అడుగులేస్తోంది.

సిఎంతో 'వంటేరు' భేటీ ఎందుకు..?

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో గురువారం మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్‌రెడ్డి భేటీ [illegible] కావలి నియోజకవర్గ ంలో వంటేరు వేణుగోపాల్‌రెడ్డి తరఫున కావలి ఎంఎల్ఎగా గెలి చారు. ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. గత కొంత కాలంలో రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆయన మళ్లీరాజ కీయాల్లోకి వస్తారా? వంటేరు కథ ముగిసినట్లేనా? అనే అనుమానాలను పటాపంచల్ చేస్తూ ముఖ్యమంత్రి వద్ద ప్రత్యక్షమయ్యారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ విషయమై ఆదాలతో మాట్లాడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆయనను ఆహ్వానించారు. హైదరా బాద్ నుంచి వస్తూ ఆదాల ప్రభా కర్‌రెడ్డి వంటేరు వేణుగోపాల్‌రెడ్డిని వెంటపెట్టు కొచ్చారు. రీజియన్ కో-ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసులురెడ్డి, ప్రభు త్వ సలహాదారులతోనూ కలిశారు. తాను ఉన్నానని చెప్పే ప్రయత్నం చేశారు. ఆటు తరువాత ముఖ్యమంత్రిని కలిశాక "మీరు ఏదో పనిచేయాలి" అన్నట్లు ముఖ్యమంత్రి అన్నట్లు తెలిసింది. ప్రస్తుతం నెల్లూరులో ఇబ్బందులున్నందున తరువాత చూస్తాను అన్నట్లు తెలిసింది. వంటేరు కావలి రాజకీయాల్లో మళ్లీ రీ ఎంట్రీ ఇవ్వడంలో ఆయ నకు ప్రాధాన్యత ఇస్తారని ప్రచారం సాగుతోంది. ఏం జరుగుతుందో చూడాలి.

'కాటంరెడ్డి' పాదయాత్ర అంతర్యమేమిటి..?

అల్లూరు మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి "విష్ణుశంఖారావం" పేరుతో వారం రోజుల నుంచి పాద యాత్ర నిర్వహిస్తున్నారు. నియోజక వర్గంలో మంచి పట్టున్న విష్ణువర్ధన్‌రెడ్డి ఇటీవల రాజకీయంగా కొంత ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్, వైసిపి, టిడిపిల్లో కొనసాగారు. గత ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. అప్పటి నుంచి రాజకీ యాలకు దూరంగా ఉంటున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయన రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి. గత వారం రోజుల నుంచి ఆయన నియో జకవర్గంలో కలియతిరుగుతున్నారు. "విష్ణుశంఖారావం"తో గడప గడపకు తిరుగుతున్నారు. ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఇవే తనకు చివరి ఎన్నికలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. 2024 ఎన్నికల్లో తాను పోటీలో ఉంటానని ఇప్పటికే తేల్చి చెప్పారు. ఆయన ఏ పార్టీ నుంచి అభ్యర్థిగా ఉంటారనే ఆసక్తి జనంలో నెలకొంది. వైసిపి పెద్దలు ఇప్పటికే కాటంరెడ్డి విషువర్దన్‌రెడ్డితో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. పలుమార్లు ఆయనను కలిసి మాట్లాడారు. కావలి వైసిపి టికెట్ కోసం ఆయన ప్రయ త్నాలు చేస్తున్నారని సమాచారం. రెండు నియోజకవర్గాల్లో ఎంఎల్ఎలు వెళ్లిపోయి పార్టీపై కారాలు, మిరియాలు నూరుతోన్న పరిస్థితుల్లో కావలి విషయంలో ఇప్పుడే జోక్యం చేసు కుంటే పరిస్థితి మరింత దయ నీయంగా మారుతుందని వైసిపి అధిష్టానం ఆచీ తూచీ అడుగు లేస్తుంది. ఏం జరుగుతుందో చూడాలి.


కావలి నియోజకవర్గంలో కాటంరెడ్డి విషువర్దన్‌రెడ్డి పాదయాత్ర (ఫైల్ ఫోటో)

కోటంరెడ్డిపై స్టేషన్‌లో ఫిర్యాదు

ప్రజాశక్తి-నెల్లూరు: రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బెదిరించారంటూ 22వ డివిజన్ కార్పొరేటర్ మూలే విజయభాస్కర్‌రెడ్డి వేదాయపాళెం పోలీసు స్టేషన్ (5వ నగరం)లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం కార్పొరేటర్ ఎం. విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ తాను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వీరాభిమానని, ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారే ప్రసక్తే లేదని తేల్చి చెప్పాడు. 22వ డివిజన్ కార్పొరేటర్ మూలే విజయభాస్కర్‌రెడ్డి కార్యాల యంలోని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఫ్లెక్సీలను తొలగించారు. మధ్యాహ్నం తన కార్యాలయానికి వచ్చిన రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తనపై బెదిరింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. తన ఇంటికి వచ్చి జగనన్నకోసం అవసరమైతే ప్రాణాలు అర్పించేందుకైనా సిద్ధమేనని, దయచేసి తనజోలికి రావద్దంటూ కన్నీటి పర్యంతమయ్యారు.రాజకీయ పదవులు పొందాలని తనకు ఆశలేదని,ఆర్థికంగా శక్తి లేదని స్పష్టం చేశారు. నిజాయతీగా వైసిపిలోనే కొనసాగుతానన్నారు. తనపై ఏదైతే జరిగిందో అదే స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. తనకు ఎవరి అండదండలు అవసరం లేదని, ఒక్కడినే పోరాటం చేస్తానని, అవసరమైతే జగన్మోహన్‌రెడ్డి కోసం చనిపోయేందుకు సైతం సిద్ధమన్నారు.

6న చలో కలెక్టరేట్

ప్రజాశక్తి-నెల్లూరు: టిడ్కో గృహాలు, జగనన్న కాలనీ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 6వ తేదీ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పిలుపు నిచ్చారు.శుక్రవారం సంతపేట ప్రాంతంలోని సిపిఐ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో దామా అంకయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నెల కొన్న టిడ్కో గృహాలు జగనన్న కాలనీ సమస్యల పైన లబ్ధిదారులతో కలిసి పోరాటం చేస్తున్నా మన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, యామల మధు, నంది పోగు రమణయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి మధు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు: మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో వైసిపి విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ వైసిపి విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ఆవిష్కరిం చడం శుభపరిణామ మన్నారు. కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ కోటేశ్వం రావు రూరల్ డివిజన్ అధ్యక్ష కార్య దర్శులు సురేందర్ రెడ్డి సాంబశివరావు సురేష్ బాబు, షరీఫ్ , కార్తీక్ సభ్యులు పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కాదు.. మ్యాన్ ట్యాపింగ్

-మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రతివిమర్శ

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేస్తున్న ఆరోపణ 'ఫోన్ ట్యాపింగ్ ' అనేది అబద్ధమని, అది 'ఆడియో రికార్డ్' అని ఆయన అంతరాత్మకు తెలుసని, వాస్తవానికి జరిగింది 'చంద్రబాబు మ్యాన్ ట్యాపింగ్ ' మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఫోన్ టాపింగ్ ఆరోపణలు చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆరోపణలకు సంబంధించి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతి విమర్శలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రతిపక్ష నేత చంద్రబాబు ట్రాప్ లో పడి అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అది ఫోన్ టాపింగ్ కాదని రికార్డింగ్ అని స్పష్టం చేశారు. పదవులు రాలేదన్న ఆవేదనతో మాట్లాడటం సరికాదన్నారు. ప్రతిపక్ష పార్టీ టిడిపి నాయకులకు ఒక అస్త్రం ఇచ్చేందుకు ఈ విధంగా మాట్లాడుతున్నారన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వైసిపిని వీడి టిడిపిలోకి వెళ్లేందుకు కారణాలు వెతికి చూపించడం సరికాదన్నారు. కేవలం పదవుల కోసం శ్రీధర్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రాజకీయంగా ఆత్మహత్య లాంటిదన్నారు.ఇప్పటికైనా శ్రీధర్ రెడ్డి ఆలోచన చేసి అర్థరహిత ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. ఎన్ కౌంటర్ చేయాల్సిన అవసరం తమకు లేదన్నారు. ఎంఎల్ఎల పనితీరు పార్టీ బలోపేతానికి సంబంధించి ప్రభుత్వ సలహాదారుగా సజ్జల రామకష్ణారెడ్డి అనేక సలహాలు ఇస్తుంటారన్నారు. సజ్జల రామకష్ణారెడ్డిని, సమావేశం ఏర్పాటు చేసి ఆడియో టేపులు చూపించి కావాలని విమర్శించావన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కేటుగాడు లాంటి వాడు పవన్ కల్యాణ్ అని ధ్వజమెత్తారు. తోలుబొమ్మలాటలో కామెడీ పాత్ర పోషించేవాడిగా మిగిలిపోక తప్పదన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

8 మంది విద్యార్థులకు 'విదేశీ విద్యాదీవెన'

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లా నుంచి విదేశాల్లో విద్యనుభ్యసించేందుకు దరఖాస్తు చేసుకున్న 8 మంది విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యాదీవెన పథకంలో మొదటి విడతగా రూ. 63,78,693 ల మెగా చెక్కును కలెక్టర్, ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. శుక్రవారం తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగనన్న విదేశీ విద్యా దీవెన కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ చక్రధర్ బాబు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు.

కామాంధుడిని ఉరితీయాలి..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: బుజబుజ నెల్లూరులో 9వ తరగతి చదువుతున్న మేఘనపై యాసిడ్ దాడి చేసి, అత్యంత కిరాతకంగా హత్య చేసిన కామాంధుడికి ఉరి శిక్ష వేయాలని అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, సీఐటియు కార్మికులు డిమాండ్ చేశారు. బాలిక హత్యను నిరసిస్తూ శుక్రవారం రాత్రి మండలంలో కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడారు.బాలిక మేఘన మతికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా, అధ్యక్షురాలు ఎస్. కె. మస్తానమ్మ, సిపిఎం మండల కార్యదర్శి వేగురు వెంకయ్యలు మాట్లాడారు.కార్యక్రమంలో ఆశ వర్కర్స్ మండల కార్యదర్శి మధుసూదనమ్మ, విజయమ్మ, కవిత, అనిత, రత్నమ్మ , జయమ్మ, తులసమ్మ, వేగూరు శంకరయ్య, నాశిన పరశు రామయ్య, శివ, గణేష్, శీను, వేగూరు వెంకటేష్, రామచంద్రయ్య, గోపి పాల్గొన్నారు.


కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తున్న దృశ్యం

ముత్యాలపాడులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

ప్రజాశక్తి-లింగసముద్రం: మండలంలోని ముత్యాలపాడు పంచాయతీలో టిడిపి మండల అధ్యక్షులు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పంచాయతీలోని ముత్యాలపాడు, ముత్తంవారిపాలెం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసు కున్నారు.ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతటి దారుణమైన పరిస్థితులు ఉన్నాయో ప్రజలంతా అర్థం చేసుకోవాలని, ఒక్క ఛాన్స్ అని నమ్మించి ముఖ్యమంత్రి ప్రజలను పీడించుకు తింటున్నారన్నారు.వైసిపి పరిపాలనలో అన్ని రేట్లు పెరిగిపోయాయని,ఇసుకను దోచుకుంటున్నారని విమర్శించారు.అనంతరం ముత్యాలపాడు గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామా పార్టీ అధ్యక్షులు వై.మాధవ,టిడిపి నాయకలు సుబ్బునాయుడు, బి.శ్రీని వాసులు, పద్మారావు, రాఘవేంద్ర, మైపార్టీ సెల్ అధ్యక్షులు నాయబ్, విశ్వనాథపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, నీలం బ్రహ్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పి.మాల్యాద్రి, చెంచయ్య, రామారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో పట్టణంలోని 21 వార్డులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షులు పాకల మల్లికార్జున ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. మల్లేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి పరిపాలన పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చూస్తే అర్థమవుతుందన్నారు.కార్యక్రమంలో వార్డు నాయకులు గుమ్మా శివ, సునీల్, నారయ్య, సుబ్బరాయుడు, నాదెండ్ల మధు, కళ్యాణ్, మధు, ఇతర నాయకులు పాల్గొన్నారు.


కందుకూరులో నినాదాలు చేస్తున్న దృశ్యం

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక ఆర్‌టిసి డిపో వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి డిపో అధ్యక్షులు కడిమాల ప్రవీణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి దాసం రమణయ్య మాట్లాడుతూ ఓటి, అయినా చెల్లించాలి డ్యూటీలైనా మార్చాలన్నారు. జిఒ నెంబర్ 119ని కొనసాగించాలన్నారు. ఓవర్ టైం చెల్లింపులు అలవెన్సులు రోజువారీ బస్సు ఆదాయం నుంచి నేరుగా చెల్లించాలని, ఉద్యోగ భద్రతకు తోడ్పడే 119 సర్క్యులర్ ప్రమాణాలను కొనసాగించాలని, పనిష్మెంట్లు ఇచ్చే చర్యలను విరమించుకోవాలన్నారు. ఉద్యోగుల ఆర్పిఎస్ 2017 బకాయిలు సత్వరం చెల్లించాలని డిమాండ్ చేశారు. డిపోలో అన్ని యూనియన్‌లను సమానంగా ఆధికారులు చూడాలని కోరారు. ఈ సందర్భంగా డిపో పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిఎంకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గాజుల పత్తి సురేష్, ఎస్‌కె రబ్బాని, జిల్లా ఉపాధ్యక్షులు దగ్గుబాటి మాలకొండయ్య, వేమూరి వెంకటేశ్వర్లు, ఎ. శ్రీనివాసరావు, ఎస్‌ఏ గౌసు, దగ్గుమాటి మాలకొండయ్య, కొండ సింగి శ్రీనివాసులు ,బత్తుల బ్రహ్మయ్య ,ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



కనీస వేతనాలు పెంచాలని ధర్నా

ప్రజాశక్తి-ఉలవపాడు: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఉలవపాడు ప్రాజెక్టు ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ప్రాజెక్ట్ సహాయ కార్యదర్శి బి.మార్తమ్మ అధ్యక్షత వహించింది.ఈ ధర్నా లో పాల్గొన్న సిఐటియు జిల్లా నాయకులు, ఉలవపాడు ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు జీవీబీకుమార్ పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీలకు చాలీచాలని వేతనాలు ఇస్తూ, రకరకాల యాప్‌ల పేర్లతో పనిభారం పెంచారని విమర్శిం చారు. అంగన్వాడీలు ప్రతి రోజూ ఫేస్ యాప్ వేయాలని ఆదేశాలిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో మొబైల్ నెట్ వర్క్ లేక నానా కష్టాలు తప్పవని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే ఫిబ్రవరి 6న కలెక్టర్ ఆఫీస్ ను ముట్టడి చేస్తామని హెచ్చరిక చేశారు.ధర్నా అనంతరం ఉలవపాడు సిడిపిఓ విజయ కుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు ఉలవపాడు మండల అధ్యక్ష, కార్యదర్శులు వాకా. లతారెడ్డి, ఎస్. డి. గౌస్ బాషా, సిహెచ్. ఇందిరావతి, ఎం.పద్మజ, సుభాషిణి, ఎస్‌కె పద్మజ, సురేఖ, యశోద, రమణ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు: గత నెల 29,30,31 విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లిలో జరిగినటువంటి అంతర్ జిల్లాల క్యాడేట్ జూనియర్, సీనియర్ బాల బాలికల పోటీలలో పథకాలు సాధించారు. బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని రాష్ట్ర తైక్వాండో కోశాధికారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే అబ్దుల్ సలాం తెలిపారు.క్యాడేట్ విభాగంలో బంగారు పతకాలు సాధించిన వారు వీరే.జి వరుణ్ చౌదరి, పి స్టీఫెన్ జాన్ పాల్, వి.జోయల్ క్రిస్టఫర్, ఐ శ్రావ్య, పి మేరీ స్టెల్లా, బిఎల్ అక్షర శ్రీ బంగారు పథకాలు సాధించి ఫిబ్రవరి 26,27,28 తేదీలలో హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో జరగబోవు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.



రజిత పథకాలు సాధించిన వీరే

ఎస్‌కె షాహిద్, జి మోజెస్ మనోహర్, వి వినీత, ఎన్ ఇందు

కాంస్య పథకాలు సాధించిన వీరేసిహెచ్ శ్రావ్య, సమ్రీన్ సుల్తానా, పి భాను రేఖ, టి హేమ ప్రియ, జె దివ్య, ఎస్‌కె యాస్మిన్, జె జగదీష్ సాధించారు. ఈ పోటీలకు రెఫరీలుగా వ్యవహరించినటువంటి అఖిల్, ముఖేష్ కుమార్, మనీషా, మసూద్‌లను ప్రకాశం జిల్లా వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సలావుద్దీన్ ను జిల్లా టీంకు కోచులుగా వ్యవహరించిన పి.ప్రశాంత్ బాబు, సిహెచ్ వెంకటప్రసాదులను జిల్లా అధ్యక్షులు ఉన్నం వీరస్వామి, అధ్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లు మాస్టర్ ఎస్.కె అబ్దుల్ సలాం అభినందించారు.

కె.విశ్వనాథ్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-కందుకూరు: ప్రముఖ దర్శకుడు కె.విశ్వనాథ్ మతి తెలుగు సినిమా ప్రపంచానికే కాక భారత సినీ ప్రపంచానికి తీరని లోటని కళ్యాణ భారతీ సాహితీ సంస్థ అభిప్రాయపడింది. సంగీత ప్రాధాన్యత గల చిత్రాల తోపాటు సామాజిక మార్పులు ఆకాంక్షిస్తూ వారు తీసిన పలు చిత్రాలు సినీ ప్రపంచానికి తలమానికమన్నారు. కె.విశ్వనాథ్‌కు ఘన మైన నివాళులు అర్పిస్తున్నామని సంస్థ నిర్వాహకులు వి.వి.శేషయ్య, జి.వి.మాల్యాద్రి, ఎ.విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-గుడ్లూరు: తహశీల్దార్ సూర్యనారాయణ సింగ్ శుక్రవారం విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ పరిధి లోని భూ సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు పెండింగ్ ఆన్లైన్ తదితర రైతుల మౌలిక సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు కేజీబీవీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ కాలేజి ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు ఇంగ్లీష్ పాఠ్య పుస్తకాలను టొబాకో బోర్డు 29 వేలం కేంద్రం సూపరింటెండెంట్ కె.రాజగోపాల్ రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ పాఠ్య పుస్తకాలను టోబాకో బోర్డు ఉద్యోగి వి.శరత్ బాబు డొనేట్ చేశారు. కార్యక్రమానికి హాజరైన రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ డ్రాపౌట్స్ అవుతున్న విద్యార్థులను చదువులలో ప్రోత్సాహించేందుకు కేజీబీవీ లాంటి విద్యా సంస్థలను ప్రభుత్వం స్థాపించి విద్యార్థినులకు మంచి వసతులు కల్పించిందన్నారు. వీటిని ఉపయోగి ంచుకుని చదువులలో రాణించాలని, ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని కోరారు.అనంతరం 20మంది ఇంటర్ విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలు అందించారు. కార్యక్రమంలో లెక్చరర్స్ కే. సంధ్యా రాణి, ఎస్.పద్మ, ఎస్ ఎలిజిబెత్ రాణి, సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

ప్రజాశక్తి-కందుకూరు: తిరుపతి పార్లమెంటు పరిధిలోని సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధ్యక్షతన సర్వేపల్లి నియోజకవర్గంలోని క్లస్టర్, యూనిట్, బూత్ లెవెల్ కమిటీల సమావేశం నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీ లకులు, కందుకూరు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు డాక్టర్ దివి శివరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఒక పసుపు సైనికు డిలా పనిచేయాలన్నారు. ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని, ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతంగా అన్ని గ్రామాలలో నిర్వహించాలన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్షులు పల్లంరెడ్డి రామోహన్ రెడ్డి, గుమ్మడి రాజా యాదవ్, సన్నారెడ్డి సురేష్ రెడ్డి, గాలి రామకష్ణారెడ్డి, తలశీరు మస్తాన్ బాబు, కుంకాల దశరథ నాగేంద్ర ప్రసాద్, మస్తాన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఇసుక,మద్యం పేరుతో వేలకోట్లు దోపిడీ

రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపణ

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో ఇసుక, మద్యం పేరుతో ఎవరు వ్యాపారం చేస్తున్నారో.. కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయో.. ఎక్కడకు చేరుతున్నాయో విచారణ చేసి నిగ్గుతేల్చాలని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వం ఇసుకాసురుల, సురాసురుల ఫోన్లు ట్యాపింగ్ చేస్తే అసలు విషయం బహిర్గతం అవుతుందన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని రూరల్ ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణా రెడ్డి అమెరికా ప్రెసిడెంట్ కు కూడా సలహాలు ఇవ్వగలడని తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం ఇసుక మద్యం రూపంలో వేల కోట్ల రూపాయలు దోచుకుంటుందని దానిపై సజ్జల రామకష్ణారెడ్డి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిన్న ఒక ఆడియో సోషల్ మీడియా లో హాల్‌చల్ చేసిందని, తాను సినిమా హాళ్ల యజమానుల నుంచి నెలకు రూ.2 లక్షలు మామూళ్లు వసూళ్లు చేస్తున్నానంటూ వచ్చిందన్నారు. కరోనా కారణంగా సినిమా హాళ్లు మూత వేసి, చివరకు విద్యుత్తు ఛార్జీలు చెల్లించలేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఏ విధంగా మామూళ్లు ఇస్తారని ప్రశ్నించారు. ఈ ఆడియోకి సజ్జల రామకష్ణా రెడ్డి లాంటి వారే రూప కల్పన చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తాను రాజకీయాల్లో కొత్తగా వచ్చిన వాడిని కాదని, విద్యార్థి దశ నుంచి 35 ఏళ్లుగా తాను జిల్లాలో రాజకీయాల్లో ఉన్నానన్నారు. నెల రోజుల ముందు తనకు ఆధారాలు లభ్యమైన తరువాత పార్టీకి దూరంగా జరిగానన్నారు. తాను ఎక్కడా ఒక్క మాట మాట్లాడలేదన్నారు. నగర శాసనసభ్యులు పి.అనిల్‌కుమార్ తనపై చేసిన ఆరోపణలు చూస్తే నిజంగా బాదేసిందన్నారు. 'వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి నమ్మక ద్రోహం చేశానని..ఈ నమ్మకద్రోహం వల్ల నీ బిడ్డలకు శాపంలా తగులుతుంది' అని మాట్లాడారన్నారు.సమావేశంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి

'పులి' కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: మండలంలోని నేకునాంపురం గ్రామ ఎస్‌సి కాలనీకి చెందిన పులి మాల కొండమ్మ ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందారు. ఆర్థికంగా ఇబ్బ ంది పడుతున్నారన్న విషయం తెలుసుకున్న గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడిపినేని లక్ష్మీనరసింహం రూ.15వేలు ఆర్థికసహాయం వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు కాలనీవాసులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో గోరంట్ల బ్రహ్మయ్య, కొల్లూరి వెంకటేశ్వర్లు, పులి సుబ్బారావు, పులి నరేష్, లింగాబత్తిన చంద్రమౌళి, భూపతి మాల కొండయ్య, వలేటి మోహన్‌కృష్ణ, దుర్గాప్రసాద్, కొల్లూరి మోహన్‌రావు పాల్గొన్నారు.


సాయం అందజేస్తున్న దృశ్యం

పేకాట రాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: మండలంలోని చుండి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఐదు మంది వ్యక్తులను సెబ్ అధికారులు శుక్రవారం సాయంత్రం అదుపులోకి తీసుకు న్నారు. వారివద్ద రూ.6670 లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యలు నిమిత్తం వలేటివారిపాలెం పోలీస్ స్టేషన్లో అప్పగించారు.ఈ సందర్భంగా సెబ్ సీఐ డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సెబ్ సంబంధిత నేరాల గురించి 14500 టోల్ ఫ్రీ నంబర్ కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో సెబ్ ఎస్ఐ డి మౌలాలి, సిబ్బంది పాల్గొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుదర్శన్ తెలిపారు.

మొబైల్ ఆధార్ కేంద్ర సేవలు

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో ఆధార్ కార్డు లేని గిరిజనులు మొబైల్ ఆధార్ కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ మంద రాణి పేర్కొన్నారు. శుక్రవారం ఐటీడీఏ పీఓ రూరల్ మండలం, దొంతాలి డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ పాత బట్టలతో గుడిసెలను ఏర్పాటుచేసుకొన్న 10 గిరిజన కుటుంబాల వారికి ఐ.టి.డి.ఏ ద్వారా ఏర్పాటుచేసిన మొబైల్ ఆధార్ కేంద్రం ద్వారా ఆధార్ కార్డుకు నమోదుప్రక్రియను ప్రారంభించారు.

11న నేషనల్ లోక్ అదాలత్

ప్రజాశక్తి-నెల్లూరు: ఈనెల 11వ తేదీన జిల్లాలోని అన్ని న్యాయస్థానంలో నేషనల్ లోక్ అదాలత్ జరుగుతుందని జిల్లా సేవాదికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో జిల్లాలోని న్యాయస్థానాలలో ఉన్న పెండింగ్ కేసులు సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్ ,మోటర్ ప్రమాదాల, క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు.

డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని మురగళ్ల గ్రామంలో శుక్రవారం డివైఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకైంది. జిల్లా డివైఎఫ్ఐ కార్యదర్శి ఎం వి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యదర్శిగా రఘురాం అధ్యక్షులుగా పెంచలకృష్ణ, కమిటీ సభ్యులుగా తోడేటి వెంకటేశ్వర్లు, తోడేటి రవి, తోడేటి హరిబాబు, జి.శేఖర్, తోడేటి రఘుబాబు, తోడేటి పెంచలప్రసాద్, బట్ట బాబు, తదితరులు పాల్గొన్నారు.

పంటల సస్యరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు : ఫాక్ట్ ఎరువుల కంపెనీ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మ డిపిడి జి.శివనారాయణ పంటలలో సమగ్ర పోషక యాజమాన్యం గురించి వివరించారు. పంటలలో సస్య రక్షణ గురించి, పంటల నుంచి వచ్చిన వ్యర్థాలతో వేస్ట్ డికంపోజర్ సహాయంతో చక్కటి కంపోస్ట్ ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. ఎడిఎ రాజ్ కుమార్ అగ్రికల్చర్ అధికారి రాధా శాస్త్రవేత్తలు డాక్టర్ సురేఖ, కె కిరణ్ కుమార్ రెడ్డి, ఎంఎఒ గీతాకుమారి, ఫాక్ట్ జోనల్ మేనేజర్ అమరనాథ్, సీనియర్ సేల్స్ ఆఫీసర్ లోకనాథ్రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వాల్పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : తుఫాన్ నగర్ ఈద్గా మైదానంలో 7న మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి జరిగే షానే ముస్తాఫా కాన్ఫరెన్స్కి సంబంధించిన గోడ పత్రికలను శుక్రవారం ఆవిష్కరించారు. ఆశిఖానేముస్తాఫా అసోసియేషన్ కావలి వారి ఆధ్వర్యంలో తుఫాన్ నగర్, సుల్తానె, మదీనా మసీద్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యక్షులు షేక్ ముజీబ్, కార్యదర్శి షేక్ వసీం అక్రమ్, జాయింట్ కార్యదర్శి షేక్ షాజహాన్, షేక్ ఇస్మా యిల్, సభ్యులు సయ్యద్కాలేషా, దస్తగిరి, పఠాన్ గౌస్అహ్మద్, షేక్.షాహుల్, కరీముల్లా, సయ్యద్ ఘనిబాషా, షేక్ ఖాదర్బాషా, మస్జీద్ ఇమామ్ షామిమ్ రజా, నాసిర్ అహ్మద్ పాల్గొన్నారు.

సిజెఎఫ్ఎస్ స్వాధీన భూములు పంపిణీ



ప్రజాశక్తి-ఉదయగిరి : సిజెఎఫ్ఎస్ భూములను డీకేటి పట్టాలుగా రైతుల ఆక్రమణలు ఉన్న భూములను పంపిణీకి సిద్ధం చేస్తున్నామని తహశీల్దార్ సానా.శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన ఉందని అందులో భాగంగా అర్హులకు భూ పంపిణీ పకడ్బందీగా సిద్ధం చేస్తున్నామన్నారు. మండలంలో 17 పంచాయతీలో తొమ్మిది గ్రామాల లబ్ధిదారులకు భూ పంపిణీ సిద్ధం చేస్తున్నామన్నారు. 110 ఎకరాలలో 94 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. అందులో రైతుల ఆక్రమణలో పంట సాగు చేస్తున్న వారి అర్హతలను బట్టి ఎంపిక చేస్తామని, అలాగే సిజెఎఫ్ఎస్ భూములు కలిగిన రైతులకు డికెటి పట్టాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంకా భూ పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

రుద్రకోట కొండ వద్ద పరిశీలన

ప్రజాశక్తి-కావలి : రుద్రకోట గ్రామంలో కొండను జనసేన నాయకులు సిద్ధు, తోట శేషయ్య తమ అనుచరులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో కొండకు గుండు కొట్టారని వారు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కిషోర్, బాబు, ప్రభుద్దయ్య, వాహిద్, విష్ణు, మోహిద్, రామ్ ప్రసాద్, ప్రవీణ్, మల్లి, సాగర్, రుద్రకోట గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-కొడవలూరు : 30 బస్తాల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా పౌరసరఫరాల డీటీ కృష్ణప్రసాద్ తనిఖీ నిర్వహించి పట్టుకున్నారు. ఈ సంఘటన మండలంలోని చంద్రశేఖరపురంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. చంద్రశేఖరపురంలోని ఎపిఎస్సిఎస్సి గోదాము నుంచి 30 బస్తాల రేషన్ బియ్యం ట్రక్ ఆటోలో అక్రమంగా తరలిస్తూ హైవే మీదకు రాగా డీటీ కృష్ణ ప్రసాద్ గుర్తించారు. వెంటనే ఆటోతో సహ బియ్యాన్ని సీజ్ చేశారు.

నైపుణ్యాభివృద్ధితో ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : యువత చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధి, కమ్యూనికేషన్ స్కిల్స్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిస్తే ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో ఆత్మకూరు డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. వర్చుస్ కంపెనీ నిర్వాహకులు సైనిక్ చక్రవర్తి, మేనేజరు రుచికలు స్కిల్స్పై పలు విషయాలను బోధించారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రయాణం అందరి బాధ్యత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సురక్షిత ప్రయాణం అందరి బాధ్యత అని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులో శుక్రవారం ఆత్మకూరు డిఎస్పి ఎన్.కోటారెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీరాములు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మాజీ జెడ్పిటిసి డాక్టర్ ఆదిశేషయ్య, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, సిండికేట్ పార్టనర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్రెడ్డి, వైసిపి నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి, కౌన్సిలర్లు తదితరులున్నారు.

మహిళలపై దాడులు అమానుషం : ఐద్వా

ప్రజాశక్తి-మర్రిపాడు : ప్రస్తుత సమాజంలో మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని, వాటిని అరికట్టాలని ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల ఆవేదన వ్యక్తం చేశారు. గడచిన ఐదు నెలల కాలంలో బుజబుజనెల్లూరులో 9వ తరగతి విద్యార్థిని మేఘనపై మేనమామ నాగరాజు యాసిడ్ దాడిలో తీవ్రంగా గాయపడి చెన్నయ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు. ఈ ఘటనను నిరసిస్తూ స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కదిరినేనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో రామానాయుడుపల్లి హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఇంట్లో ఉన్న, బయటకు వెళ్లినా దాడులు ఎక్కువయ్యాయని, ప్రభుత్వం మహిళలపై జరిగే దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన బాలిక కుటుంబానికి ప్రభుత్వం రూ.20లక్షలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమాజంలో మహిళలు, చిన్నారులు స్వేచ్ఛగా తిరగాలంటే మద్యపానాన్ని నిషేధించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఆవాజ్ మండల ఉపాధ్యక్షులు రహంతుల్లా, కార్యదర్శి గౌస్బాషా, ఐద్వా నాయకులు రమాదేవి, మున్నీ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల

దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలో ఇటీవల దళితులపై వరుసగా జరుగుతున్న దాడులు అరికట్టాలి అని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉలవపాళ్ల, అనంతవరం పంచాయతీకి చెందిన లయన్స్నగర్ కాలనీ, దగదర్తి, చెన్నూరు, రంగసముద్రం గ్రామాలలో పర్యటించి దళితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రంగసముద్రం గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

తర్వాత దళితులపై దాడులు పెరిగాయని అలాగే రాష్ట్రంలోనూ దాడులు పెరుగుతున్నాయన్నారు. దగదర్తి మండలంలో ఉప్పలపాడు, ఉలవపాళ్ల, చెన్నూరు గ్రామాలలో దళితుల దాడులు జరిగాయన్నారు. దళితులకు అండగా నిలవాల్సిన పోలీసులు దళితులపై దాడి చేసిన కౌంటర్ కేసులు పెట్టి వేధించడం అన్యాయమని తెలిపారు. దళితులకు అండగా నిలబడేందుకోసం 8వ తేదీ ఉదయం 10 గంటలకు దగదర్తిలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నామని సదస్సులో దగదర్తిలోని ప్రజలు, దళిత సంఘాలు, మేధావులు పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ రఘురామయ్య, ఆలూరి తిరుపాలు, మండల నాయకులు కర్ర పోలయ్య, ఒంటేరు సుధాకర్, మందా సీనయ్య, తలారి రవి, వడ్లపూడి శూలాం, తదితరులు పాల్గొన్నారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కావలి : 38వ వార్డులో శుక్రవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, రాష్ట్ర ఐటిడిపి కార్యదర్శి కంచర్ల రఘు, యూనిట్ ఇన్చార్జ్, పట్టణ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి వేటూరి శివ, వార్డు అధ్యక్షులు బెజవాడ రవీంద్ర, జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు మల్లి రమణయ్య, 31వ వార్డు పార్టీ ఇన్ఛార్జ్ మంచాల ప్రసాద్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దార్ల శివకుమార్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పూడిపర్తి మురళి, యువత అధికార ప్రతినిధి జంపాని వంశీ గౌడ్, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం సుందర వారి కండ్రిక గ్రామంలో శుక్రవారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఒంటేరు ప్రసన్న, ఎన్నాబత్తి వెంకటేశ్వర్లు, ఎల్.సుధీర్బాబు, పంది.శ్రీనివా సులు, కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, యర్రం. వెంకటేశ్వర్ రెడ్డి, ఒంటేరు మాల్యాద్రి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : రైతులకు మద్దతు ధర కాకుండా లాభసాటి ధర ఏర్పాటు చేయాలని టిడిపి నాయకులు రామిశెట్టి కృష్ణచైతన్య పేర్కొన్నారు. శుక్రవారం వుడ్హౌస్పేట గ్రామంలో బీద గిరిధర్ ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. బండి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ టిడిపికి పూర్వ వైభవాన్ని తీసుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బీద గిరిధర్, బుల్లా కృష్ణారెడ్డి, అరగల రమణయ్య, షేక్ నజీర్ భాషా, చెంతాటి రాజశేఖర్ బాబు, కావలి జగన్ మోహన్రావు ఉన్నారు.

గ్రిగ్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - కావలి : స్థానిక జిల్లాపరిషత్ హైస్కూలు గ్రౌండ్లో శుక్రవారం 98వ గ్రిగ్ మెమోరియల్ టోర్నమెంట్ను కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయపతాకాన్ని ఎగురవేశారు. 800 మీటర్ల పరుగు పందేలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కావలి, బోగోలు, దగదర్తి, అల్లూరు మండ లాల విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామరాజు (సురేష్) తిరువీధి ప్రసాద్, పుత్తూరు నాగాచారి, పీ.డీ. పి.ప్రసాద్రెడ్డి పాల్గొన్నారు.

కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి-జలదంకి : మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక ఏకగ్రీవమైంది. జలదంకి గ్రామానికి చెందిన ఫయాజ్ కో ఆప్షన్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించగా ఒకే ఒక్క నామినేషన్ దాఖలైంది. నిబంధనలు మేరకు మధ్యాహ్నం 1గంటకు ఫయాజ్ కో ఆప్షన్ సభ్యునిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రమాదేవి, ఎంపిడిఒ శ్రీధర్లు ప్రకటించారు. ఫయాజ్తో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన సభ్యుడిని పలువురు సన్మానించి అభినందనలు తెలియజేశారు.

ఎపికి కేంద్రం తీరని అన్యాయం

ప్రజాశక్తి-బిట్రగుంట

కేంద్రం ప్రభుత్వం విభజన హామీని తుంగలో తొక్కి ఎపికి తీరని అన్యాయం చేసిందని మండలం సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. కేంద్రం చేసిన బడ్జెట్పై సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం నరేంద్ర మోడీ ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్లో సామాన్యులకు ఒరిగిందేమీ లేదని, బడ్జెట్లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. కేంద్రంలో 60 లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని, వాటిని భర్తీ చేయడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వ ఆస్తులను ఆదాని లాంటి కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తుందన్నారు. పోలవరం అంశం 1956 నుండి వస్తున్న అంశమని దానికి సరైన బడ్జెట్ను కేటాయించకపోవడం బాధాకరమన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సరైన ఉపాధి లేక విదేశాలలో కట్టు బానిసల్ల మనవారు బతుకుతున్నారని, మన భారతదేశం అన్ని విధాల అభివృద్ధి చెందిన దేశం అని తెలిపారు.



భారతదేశాన్ని కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్రంలో రెండు పార్టీలకు సంబంధించిన ఎంపిలు ఉన్న వారి వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని విమర్శించారు. బిట్రగుంటలోని లోకోషెడ్డ్పై ఈ బడ్జెట్లో ఎటువంటి ప్రస్తావన లేకపోవడం చాలా బాధాకరమని, బిట్రగుంటలో రైల్వే పరంగా ఉన్న 1600 ఎకరాల భూమిలో రైల్వేకు సంబంధించిన యూనిట్ను ప్రారంభిస్తే బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాల్లో ఉన్న సుమారు 2000 మందికి యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని తెలియజేశారు. మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, కడ నూతల సిపిఎం నాయకులు పోట్లూరి శ్రీనివా సులు, ఎస్.కె.అన్వర్బాషా, తదితరులున్నారు.

5న డిబిఎస్లో ఉద్యోగ ఎంపికలు

ప్రజాశక్తి-కావలి : స్థానిక డిబిఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో 5వ తేదీన ఆఫ్ క్యాంపస్ సెలక్షన్లు 2017, 2018, 2019, 2020, 2021, 2022 సంవత్సరాల్లో బిసిఎ, బిఎస్సి, ఎంసిఎ, బిటెక్ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులం దరికీ మెగా క్యాంపస్ సెలక్షన్లు తమ కళాశాలలో జరుగుతాయని కళాశాల సెక్రటరీ దామిశెట్టి బాలసురేష్బాబు పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో నూరుశాతం ఉద్యోగకల్పనే లక్ష్యంగా కళాశాల పనిచేస్తుందని ఆయన తెలిపారు. మునుపటి సంవత్సరం అనేక బహుళజాతి కంపెనీల్లో సాఫ్ట్వేర్ ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. అదేరీతిలో ఈ సంవత్సరం కూడా పేరెన్నికగన్న బహుళజాతి కంపెని హెచ్సిఎల్లో ఉద్యోగాలు కల్పించాలన్న మహోన్నత ఆశయంతో ఈ సెలక్షన్లు జరుపుతున్నామన్నారు. కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్నాయుడు మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన డిబిఎస్ కళాశాల 4వ సంవత్సరం చదువుతున్న అన్ని విభాగాల విద్యార్థులకు "ఆన్క్యాంపస్" సెలక్షన్లు హెసిఎల్ కంపెనీలో ఉద్యోగెంపికలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్బాబు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్ పునరుద్ధరణ కోసం వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కేంద్ర ప్రభుత్వం మైనారిటీ ముస్లిం విద్యార్థులకు 2వ తరగతి నుండి 8వ తరగతి వరకు రద్దు చేసి ఉన్నారని, ఆ స్కాలషిప్లను పునరుద్ధరణ చేయాలని కోరుతూ ఆత్మకూరు ఆవాజ్ రాష్ట్ర సెక్రటరీ పి.యస్థాని శుక్రవారం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్రెడ్డికి వినతి పత్రం అందజేశారు.



కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు పి.యస్థాని బాషా, ఆత్మకూర్ ఆవాజ్ మండల కమిటీ సభ్యులు పి.మస్తాన్, పి.అజ్గర్, ఎస్డి అల్తాఫ్, ఎస్కె బాబు, ఎస్కె మాబాషా, ఎస్కె బాబు, ఎస్కె అక్బర్, ఎస్కె రఫీ, ఎస్కె బషీర్, తదితరులు పాల్గొన్నారు.

మేకపాటికి ఘన నివాళి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నెల్లూరుపాలెం సెంటర్లో ఏర్పాటు చేసిన మాజీ మంత్రి మేకపాటి గౌతమ్రెడ్డి కాంస్య విగ్రహానికి శుక్రవారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్రెడ్డితో పాటు గౌతమ్రెడ్డి కుమారె అనన్య రెడ్డి ఘనంగా నివాళు అర్పించారు. ఈ సందర్భంగా కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జనసేన సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-కావలి : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం 10వ తేదీ నుండి 28వ తేదీ వరకు కొనసాగుతుందని జిల్లా కార్యదర్శి సమ్మెట వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలిపారు. పవన్కళ్యాణ్ గత సంవత్సరం బీమాకు ప్రీమియం రెండు కోట్లు తన సొంత నిధులను కేటాయించగా, ఈ సంవత్సరం కూడా తన సొంత నిధులను కేటాయించినట్లు తెలిపారు. క్రియాశీలక సభ్యత్వం చేయించుకున్న వారికి సంవత్సరం పాటు ప్రమాద బీమా రూ.5లక్షలు, గాయాలు తగిలినట్లయితే రూ.50వేలు బీమా వర్తిస్తుందన్నారు.

5న వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 5వ తేదీ ఆదివారం షిరిడి సాయిరాం కళాశాల ఆవరణంలో జెట్టి శేషారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వారి నిర్వహణలో సుగర్, బిపి వ్యాధుల వారికి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జెవివి నాయకులు తెలిపారు. సుగర్ పరీక్షలు నిర్వహించి కేవలం రూ.200లకు సరిపడా మందులు ఇస్తున్నట్లు, ఈ అవకాశాన్ని పట్టణంలోని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.

తైవాన్ మంత్రి పర్యటన వివరాలు తెలపాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ఇటీవల తైవాన్ ఆర్థిక వ్యవహారాల మంత్రి భారత్లో పర్యటించిన విషయం వాస్తవమేనా అలా అయితే, పర్యటన వివరాలు, భారతదేశం-తైవాన్ మధ్య ఎఫ్టిఎలో భాగంగా, భారతదేశంలో సెమీకండక్టర్ తయారీ యూనిట్లు స్థాపించడానికి తైవాన్ సహాయం చేస్తుందనే విషయం కూడా వాస్తవమేనా అని శుక్రవరం పార్లమెంటులో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. 5జి, సమాచార భద్రత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మొదలగు రంగాలలో తైవాన్ నుండి మంత్రిత్వ శాఖ సహాయం తీసుకుంటుందనే విషయం కూడా వాస్తవమేనా ప్రశ్నించారు.

ఎస్డబ్ల్యుఎఫ్ ధర్నా



ప్రజాశక్తి -కావలి : స్థానిక ఎపిఎస్ ఆర్టిసి డిపో ఎదుట ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం ఎస్డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యదర్శి పి.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ ఒ.టి. డ్యూటీలకు అదనపు సొమ్మును తక్షణమే చెల్లించాలన్నారు. లేనిపక్షంలో ఒ.టి.డ్యూటీలను స్టాఫ్ డ్యూటీలుగా మార్చాలన్నారు. పి.డి.-01-2019 సర్క్యులర్ను విధిగా అమలు జరపాలన్నారు. నైట్అవుట్ అలవెన్స్లను ఏ నెలకానెల జీతంతో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఎస్డబ్ల్యుఎఫ్ అధ్యక్షులు డి.ఆర్.రెడ్డి, కోశాధికారి సిహెచ్.వెంకటేశ్వర్లు, యు.మధు, వి.వి.రెడ్డి, ఎం.ఎ.బేగ్, గ్యారేజీ సెక్రటరీ వై.శీతారామయ్య, గౌరవాధ్యక్షులు ఎం.వెంకయ్య, సభ్యులు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, DEVALLA LIKHITHA REDDY D/o. Devalla Krupakar Reddy residing at Flat No. 401, Sudharshan Deluxe Apartment, Pappula Street, Stonehousepet, Nellore, SPSR Nellore District, (A. P) solemnly declare that my son surname has changed to **GAURANSH REDDY DEVALLA** (New Name) Instead of Gauransh Reddy Panjam(Old Name).

డాక్యుమెంటు పోయినవి

మలేపాటి మనుతేజ, తండ్రి **మల్లికార్జున** (లేట్), డోర్ నెం. 17-4-131, మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ దగ్గర, తిప్పరాజు వారి వీధి, నెల్లూరు-1. మేము నెల్లూరు నుండి బుచ్చిరెడ్డిపాళెంలోని శాంతినగర్ వెళుతుండగా మా ఇంటి **ఒరిజినల్ డాక్యుమెంటు నెం. 4930/2022** పోయినది. మా డాక్యుమెంటు ఎవ్వరికైనా దొరికిన ఈ క్రింది ఫోన్కి తెలియజేసిన తగిన పారితోషికం ఇవ్వగలము.

సెల్: **83318 75336**

డ్రగ్స్ నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో డ్రగ్స్, గంజాయి వంటి పదార్థాల నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు ఎస్ఐ బాల మహేందర్నాయక్ అన్నారు. స్థానిక మండల కేంద్రంలో డ్రగ్స్ నిర్మూలన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బాల మహేంద్ర నాయక్ మాట్లాడుతూ మండలంలో యువత చెడుదారి పట్టకుండా అవగాహన కల్పించడం కోసం జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ నారాయణ, ప్రసాద్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : డ్రగ్స్ బారిన పడకండి – బంగారు భవితను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు ప్రముఖ మానసిక వైద్యురాలు డాక్టర్ రమ్య పిలుపు నిచ్చారు. "సే నో టు డ్రగ్స్" పేరుతో జన చైతన్య వేదిక కావలి పట్టణంలోని పుల్లారెడీ నగర్లో శుక్రవారం సాయంత్రం సెమినార్ను నిర్వహించారు. సుమారు 300 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. వోలేటి ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్లో డాక్టర్ రమ్య మాట్లాడారు. జనచైతన్య వేదిక వ్యవస్థా పకులు పోబ్బ సాయి, కళాశాల డైరెక్టర్ సురేంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ అల్తాఫ్, పి.డి.ఎస్.యు నాయకులు కరవది భాస్కర్, ఎల్.ఐ.సి రైటర్డ్ శ్రీనివాసులు, సభ్యులు నాగార్జున, నయీమ్, ఖలీషా, అజయ్ ఉన్నారు.

ఆధునిక మార్పులకు అనుగుణంగా నర్సింగ్ సేవలు

ప్రజాశక్తి-నెల్లూరు

వైద్యరంగంలో ఆదునికపరమైన మార్పులను అందిపుచ్చుకొని వాటిని ఆధారంగా చేసుకొని నర్సింగ్ సేవలు అందించాలని డాక్టర్ సంఘమిత్ర గాంధ్ర పేర్కొన్నారు. శుక్రవారం కిమ్స్ నర్సింగ్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలోని బొల్లినేని నర్సింగ్ కళాశాల ఆవరణంలో ల్యాంప్ లైటింగ్, క్యాసింగ్ సెరి-2022 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎన్ఎం, బిఎస్సి,ఎంఎస్సి నర్సింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిమ్స్ వైద్యశాల న్యూరో విభాగం డాక్టర్ సంఘమిత్ర గాంధ్ర ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్ కాకుమాను కవితా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య రంగంలో నేడు అత్యంత ఆధునిక సాంకేతిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని వాటికి అనుగుణంగా సేవలందించాలన్నారు. ఎంఎస్సి నర్సింగ్, బిఎస్సి నర్సింగ్ విద్యార్థులకు యూనివర్శిటీ ప్రశంసాప్రతాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సిఇఒ గిరినాయుడు, శివమాల, ప్రిన్సిపాల్ అశోక్, కిమ్స్ వైద్యశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

దావా సమను
మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 502 / 2021

కల్లూరి భాస్కర్ రెడ్డి – వాది
Vs
అడపా రాంప్రసాద రావు – ప్రతివాదులు

To,
అడపా రాంప్రసాద రావు, తండ్రి **ఓబన రావు,** అడపా వారి వీధి, లింగసముద్రం గ్రామం మరియు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

అను వారికి పై నంబరు దావాలో వాది ప్రామిసరీ నోట్ పరిహారము కోరుతూ మీపై దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావా నోటీసు నిమిత్తము **తేది: 08-02-2023 న ఉదయం 10.30 నిమిషములకు** పై కోర్టు వారి ఎదుట మీరు ఖుద్దున గాని లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోగలరు లేనియెడల మీ పరోక్షమున విమర్శించి తీర్మానించబడును.

వాయిదా తేది: 08-02-2023

పి.ఆర్.కె. మురళి
అడ్వకేట్, కందుకూరు.

In the Court of the I Addl. Senior Civil Judge : Nellore
I.A.No. 291 / 2022
O.S.No. 218 / 2016

Maddina Penchalaiah - Petitioner / Plaintiff
Vs
1. Sri Venkata Ramana Real Estates, Rep.by Managing Partner **Bogolu Gangadhar Reddy** and 12 Others - Respondents / Proposed LRs

Notice

To,
R13. **Allampati Madhavi Latha,** W/o **A. Ravindra Reddy,** Residing at Plot No. 176, Jayanagar Colony, Kondayapalem, B.V. Nagar, Nellore City.

పై నెంబరున పిటిషనరు/వాది పై దావా ఓ.ఎస్.నెం. 218 / 2016 లో 5వ ప్రతివాది అయిన ఊరిబిండి మస్తానమ్మ చనిపోయినందున ఆమె వారసులుగా (11, 12 మరియు 13 ప్రతివాదులుగా) చేర్చమని పిటిషన్ వేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్లో మీకు నోటీసు నిమిత్తం **తే10-02-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బి. శ్రీనివాసన్, బి.ఎస్సి., బి.ఎల్.,
పిటిషనర్ / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
O.S.NO. 35 OF 2022

Andhra Pragathi Grameena Bank, Podalakuru Branch(Rep. by its Branch Manager). ...వాది
Vs
1.Koduru Mahesh Kumar & another ...ప్రతివాదులు

To
Koduru Mahesh Kumar (D.1), S/o Masthan Reddy, R/o Shashak Cut fashion, 25-2-423, New Miltary Colony, Nippo Back Side, Podalakuru Road, Nellore Town S.P.S.Nellore Dist.

దావా నోటీసు

పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ నిమిత్తం వాది మీ మీద దావ దాఖలు చేసివున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తే.28.03.2023దికి వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వతహాగా గాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్నా యడల తెలుపుకోవచ్చును. లేనియడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.

చిల్లకూరు రఘునాథరెడ్డి
వాది తరపు న్యాయవాది, సెల్ : **9440273358.**

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
O.S. NO.92 OF 2022

Andhra Pragathi Grameena Bank,Gudur Branch(Rep. by its Branch Manager). ...వాది
Vs
1.Nutam Kamakshi & another ...ప్రతివాదులు

To
Nutam Kamakshi(D.1), W/o Vijaya Kumar, R/o Piduru Village, Manubolu Mandal, S.P.S Nellore Dt.

దావా నోటీసు

పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ నిమిత్తం వాది మీ మీద దావ దాఖలు చేసివున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తే.24.02.2023దికి వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వతహాగా గాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్నా యడల తెలుపుకోవచ్చును. లేనియడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.

చిల్లకూరు రఘునాథరెడ్డి
వాది తరపు న్యాయవాది,
సెల్ : **9440273358.**

పొలాల్లోకి బాట సౌకర్యం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



మాజీ సర్పంచ్ చౌరవతో పొలాల్లోకి చక్కని బాట సౌకర్యం ఏర్పడింది. వివరాల్లోకి వెళితే.. నరుకూరు పంచాయతీ పరిధిలోని నీటి పారుదల శాఖకు సంబంధించిన కాలువ పోరం బోకు భూమిని నరుకూరు గ్రామానికి చెందిన రైతు నాసిన పోలయ్య ఆక్రమించు కొన్నాడు. దాంతో సంబంధిత కాలువ కింద వరి సాగు చేస్తున్న రై తులకు బాట సౌకర్యం లేకుండా పోవడమే కాకుండా పండించిన ధాన్యం రవాణాలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ వస్తున్నారు. నరుకూరు మాజీ సర్పంచ్ ఆకుల మధు వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. సమస్యను మధు సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు అధికారులు వచిచ సర్వే చేసి ఆక్రమణను తొలగించారు. పోలీసులు వచ్చి ఆక్రమణదారులను ఘటనా స్థలి నుంచి బయటకు పంపివేశారు.

PUBLIC NOTICE

Notice is hereby given that the 'Scheduled Properties' mentioned hereunder are owned by and is in actual physical possession of M/s. Krishnapatnam Infratech Limited CINU45209TG 2008 PLC057033 and its registered Office at No. 379, Lakshmi Towers, Road No. 10, Jubilee Hills, Hyderabad – 500 033, India, (hereinafter referred as 'Owner'), as the sole and absolute right, title and interest holder thereof and is proposing to mortgage the Scheduled Properties. The Owner claims that its rights are free from all encumbrances, charges, claims, etc. of whatsoever nature and that it has a clear and marketable title in respect of the 'Scheduled Properties'. This public notice is issued for verification of the title of the 'Owner' with respect to the 'Scheduled Properties'.

All or any persons including any banks, financial institutions or any other party or person, having any valid and legal claim, right, title, demand or interest by virtue of any sale, gift, lease, tenancy, license, exchange, partition, mortgage, charge, lien, inheritance, succession, trust, maintenance, possession, easement, agreement, lis-pendens, stay order, attachment, decree, specific performance or otherwise or any other right of whatsoever nature are required/ called upon to convey their objection/s in writing to M/s VAT Legal at No. 34, Lakshmi Enclave, South Boag Road, T.Nagar, Chennai – 600017, within (14) fourteen days from date of this notice, along with all supporting documents relating to such claim, failing which it shall be presumed that there is /are no claim/s and such claim/s if any, shall be considered to be waived and abandoned and thus void in respect of the 'Scheduled Properties'.

SCHEDULED PROPERTIES

Item I
All that piece and parcel of land and building comprised in Survey Number's 482/1, 482/2, 481, 480/2, 489/2, 451, 453/2, 489/1, 487, 494/1-2, 495, 498/1, 320/1, 319/2-2, 319/2-1B, 316/1, 301/3-1, 359/2A, 357, 358, 355, 359/2B, 354, admeasuring an extent of Acre 10.136 Cents, situated at Epuru Bit – 1B Village, Muthukur Mandal, Sri Potti Sriramulu Nellore District.

Item II
All that piece and parcel of land and building comprised in Survey Number's 346, 345, 348, 349, 350, 351, 352, 353, 360/1, 360/2, 326, 323, 322, 321, 320/2, 320/1, 319/2-2, 319/2-1B, 316/1, 301/3-1, 359/2A, 357, 358, 355, 359/2B, 354, 355 356, admeasuring an extent of Acre 10.0910 Cents, situated at Narikellapalle Village, Muthu kur Mandal, Sri Potti Sriramulu Nellore District.

M/s VAT Legal,
Advocates and Legal Consultants.

In the Court of the I Addl. Senior Civil Judge : Nellore
I.A.No. 292 / 2022
O.S.No. 218 / 2016

Maddina Penchalaiah - Petitioner / Plaintiff
Vs
1. Sri Venkata Ramana Real Estates, Rep.by Managing Partner **Bogolu Gangadhar Reddy** and 12 Others - Respondents / Proposed LRs

Notice

To,
R13. **Allampati Madhavi Latha,** W/o **A. Ravindra Reddy,** Residing at Plot No. 176, Jayanagar Colony, Kondayapalem, B.V. Nagar, Nellore City.

పై నెంబరున పిటిషనరు/వాది పై దావా ఓ.ఎస్.నెం. 218 / 2016 లో 5వ ప్రతివాది అయిన ఊరిబిండి మస్తానమ్మ చనిపోయినందున ఆమె వారసులుగా (11, 12 మరియు 13 ప్రతివాదులుగా) చేర్చమని పిటిషన్ సమయానికి వేయనందుకు అబేట్మెంట్ అయినందున అబేట్మెంట్ ఆర్డర్ని సెటసైడ్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్లో మీకు నోటీసు నిమిత్తం **తే10-02-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బి. శ్రీనివాసన్, బి.ఎస్సి., బి.ఎల్.,
పిటిషనర్ / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Senior Civil Judge : Nellore
I.A.No. 293 / 2022
O.S.No. 218 / 2016

Maddina Penchalaiah - Petitioner / Plaintiff
Vs
1. Sri Venkata Ramana Real Estates, Rep.by Managing Partner **Bogolu Gangadhar Reddy** and 12 Others - Respondents / Proposed LRs

Notice

To,
R13. **Allampati Madhavi Latha,** W/o **A. Ravindra Reddy,** Residing at Plot No. 176, Jayanagar Colony, Kondayapalem, B.V. Nagar, Nellore City.

పై నెంబరున పిటిషనరు/వాది పై దావా ఓ.ఎస్.నెం. 218 / 2016 లో 5వ ప్రతివాది అయిన ఊరిబిండి మస్తానమ్మ చనిపోయినందున ఆమె వారసులుగా (11, 12 మరియు 13 ప్రతివాదులుగా)చేర్చమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఎల్ఆర్స్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్లో మీకు నోటీసు నిమిత్తం **తే10-02-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బి. శ్రీనివాసన్, బి.ఎస్సి., బి.ఎల్.,
పిటిషనర్ / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the VI Addl. District Judge : Nellore
E.P.No. 40 / 2017
O.S.No. 57 / 2015

Pokuru Prabhakar Rao .... D.H.R. / Plaintiff
Vs
1. **Anam Anji Reddy** (Died)
2. **Anam Anuradha**
3. **Anam Veera Prathap Reddy** .... J.Drs / Defendants

Notice

To,
JDR-2. Anam Anuradha, W/o Late **Anji Reddy**
JDR-3. Anam Veera Prathap Reddy, S/o Late **Anji Reddy,** J.Drs 2 & 3 are resident of Sri Sathyasai Paradise, 3rd Floor, Flat No. 306, Balaji Nagar, Nellore.

పై నెంబరున డిక్రీ హోల్డరు జప్తుకాబడిన జెడిఆర్స్ తాలూకు స్థిరాస్తిని వేలంకు కోరినందున, సదరు ఇ.పి.లో మీకు సేల్ నోటీసు (66 నోటీసు) నిమిత్తం **తే14-02-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.సుబ్బారెడ్డి, బి.కాం., బి.ఎల్.,
తుమ్మ చిట్టిబాబు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In the Court of the VI Addl. District Judge : Nellore
E.P.No. 743 / 2022
O.S.No. 220 / 2014

Kanganti Anuradha .... D.H.R. / Plaintiff
Vs
Tanneeru Doraswamy Babu .... J.D.R. / Defendant

Notice

To,
Tanneeru Doraswamy Babu, S/o **T. Venkata Rathnam,** Resident of D.No. 27-1-990, Balaji Nagar, Nellore.

పై నెంబరున డిక్రీ హోల్డరు పై తెలిపిన కోర్టులో మీపై ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డర్ 21, రూల్ 22 నోటీసు నిమిత్తం **తే14-02-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

మలిరెడ్డి శ్రీనివాసులు, బి.కాం., బి.ఎల్.,
తుమ్మ చిట్టిబాబు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.